17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,24 మార్చి 2024


## పవన్ కళ్యాణ్‌తో రెడ్డి అప్పల నాయుడు భేటీ

### -రానున్న రోజుల్లో న్యాయం చేస్తానని హామి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధిష్టానం నుండి పిలుపు రావడంతో శనివారం మంగళగిరిలోనిపార్టీ కార్యాలయానికి ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు వెళ్లారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తాడేపల్లిగూడెం జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి పవన్ కళ్యాణ్‌తో భేటీ అయ్యారు.జనసేన పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రానున్న రోజుల్లో మీకు పార్టీ న్యాయం చేస్తుందని రెడ్డి అప్పల నాయుడుకి పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల ఎన్నికల కన్వీనర్ బి.విరాఘవయ్య చౌదరి పాల్గొన్నారు.

## గొల్లాయిగూడెంలో చర్చి కూల్చివేతపై వస్తున్న కథనాలు అవాస్తవం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** గత కొద్ది రోజులుగా యూట్యూబ్‌లో ఏలూరులోని గొల్లాయ గూడెం మన్నా చర్చి కూల్చివేతపై వస్తున్న విభిన్నమైన కథనాలు అవాస్తవ మనీ పలువురు ఫాదర్లు వెల్లడించారు.ఈ చర్చి కూల్చివేత విషయంలో యూట్యూబ్‌లో వస్తున్నట్లుగా మత సంబంధ సమస్యలేమీ లేవని పాస్టర్లు బుద్దుల అబ్రహం, ఫాదర్ బాల, ఫాదర్ ఐ.మైఖేల్, పాస్టర్ పీవీ రాజు,పాస్టర్ టి.శ్యాంబాబు, పాస్టర్ సుదర్శన బాబు, పాస్టర్ తిమోతి, పాస్టర్ బీరపోగు యోహాను ఇతర క్రైస్తవ సంఘాల పెద్దలు అన్నారు. శనివారం సోమవరప్పాడు సెయింట్ జాన్స్ బీఈడీ కళాశాల ఆవరణలోవారు సమావేశం అయ్యారు.పట్టణంలో ప్రజలందరుప్రేమ,సేవ,పరస్పరసహాయసహకారాలతో,ఐక్యతతో,శాంతి యుతంగా జీవిస్తున్నామన్నారు. ఎవరైనా సరే ఇటువంటి అవాస్తవ వార్తలు ప్రచారం చేస్తే నమ్మవద్దని కోరారు.

## బలమైన ప్రజాస్వామ్యం కోసం ప్రజల భాగస్వామ్యం

### - నమూనా ఈవిఎంలపై అవగాహన ప్రారంభించిన కలెక్టర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్‌శాతాన్ని పెంచిప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. శనివారం ఏలూరు కొత్త బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఓటర్లకు నమూనా ఈవిఎంలపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరు ఓటు హక్కు వినియోగించుకునే దిశగా జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

అందులో భాగంగా ఈవిఎంలపై అవగాహన కలిగించేందుకు జనసామర్థ్యం కలిగిన బస్టాండ్ వంటి ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సి విజిల్ ద్వారా అందే పిర్యాదులను 100 నిమిషాల లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో స్వీప్ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు



చురుకైన పాత్ర వహిస్తున్న డిపివో శ్రీనివాస విశ్వనాధ్ ను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్బంగా ఓటర్లను చైతన్య పరిచేందుకు కళారూపం ప్రదర్శించిన కీర్తన కల్చరల్ సొసైటీ బుర్రకద దళం కళాకారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో స్వీప్‌నోడల్‌అధికారి, జిల్లాపంచాయితీ అధికారి టి. శ్రీనివాస విశ్వనాధ్, డిఆర్డిఏ పిడి డా.ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజా వలి,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. ముక్కంటి, జిల్లా ప్రజారవాణాఅధికారి వరప్రసాద్,ఏలూరు తహశీల్దారు ముఖర్జీ,మున్సిపల్‌కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, ఆర్‌టిసిపిఆర్‌ఓ నరశింహరావు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా నిబంధనలు పాటించకపోతే చర్యలు




### -ఆడ్మిన్ వివాదస్పద పోస్టు చేస్తే జైలు శిక్ష జరిమనా

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి పోలీస్ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ అమలలోకి వచ్చిన సోషల్ మీడియా మాధ్యమాలలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి సోషల్ మీడియా మాధ్యమాల నిర్వాహకులకు,అడ్మిన్‌లకు తగిన సూచనలు సలహాలు ఆదేశాలు ఇచ్చారు.ఈసందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ట్రోలింగ్, ఆన్‌లైన్ వేధింపులు, తప్పుడు వార్తల ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఉందన్నారు. ఎక్కడైనా ఇలాంటివి జరిగితే ఆయా వాట్సప్, ఫేస్ బుక్ గ్రూప్స్ అడ్మిన్ లదే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వివాదస్పద పోస్టింగ్ లకు సంబంధించి ఆడ్మిన్ ఏంచర్యలు తీసుకోకుంటే అతడిపై పోలీసులు చర్యలు తీసుకుంటారని, అడ్మిన్ వివాదస్పద పోస్టు చేస్తే ఐటీ చట్టం. ఐపీసీ సెక్షన్ 153(ఎ) కింద శిక్ష విధిస్తారు. 3 నుంచి5ఏళ్లవరకు జైలుశిక్షపడేఅవకాశ ముంటుందన్నారు. ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని, రెండు వర్గాల మధ్య విబేదాలకు దారితీసే, విద్వేషాలు పెంచే సమాచారాన్ని వైరల్ చేసే వాటి వివరాలు సోషల్‌మీడియా వాట్సాప్ నెంబర్‌కు 90300 04969 ఫిర్యాదు చేయాలని ఎస్పి కోరారు. సోషల్ మీడియాలో జరుగు అనర్ధాలుపై ఫిర్యాదులు చేయుటకు ప్రత్యేకముగా వాట్స్ ఆఫ్ నెంబర్ 9030004969ను గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ జి స్వరూపా రాణి, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సైబర్ సెల్ ఎస్ఐ మధు వెంకట రాజ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సాపురం దేశం, జనసేన నేతలకు అధిష్టానం పిలుపు




**నరసాపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడుకు తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నుండి పిలుపు వచ్చింది. శనివారం మధ్యాహ్నం ఉండవల్లి లోని చంద్రబాబు నివాసంలో కలవాల్సిందిగా పిలుపు రావడంతో నాయుడు చంద్రబాబును కలిశారు.మే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి రామ్మోహన నాయుడు సీటు ఆశించారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడిగా పోటీ చేయనుండటంతో నరసాపురం అసెంబ్లీ జనసేనకు కేటాయించారు. దీంతో పార్టీ అధిష్టానం పై అలిగిన రామ్మోహన్ నాయుడుకార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.పార్టీ అభివృద్ధి కోసం అమెరికాలో ఉన్న వ్యాపారం వదులుకొని ఎంతో నష్టపోయానని, నాకు ఇవ్వాల్సిన టిక్కెట్టు వేరే పార్టీకి ఇస్తే ఎలాగ అంటూ తెలుగుదేశం పార్టీ మీటింగులో భావోద్వేగానికి గురై కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

రామ్మోహన్ నాయుడు సొంత స్థలంలోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఆఫీసు తన సొంత స్థానంలో ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమంలో పాల్గొనకుండా దూరంగా ఉంటున్నారు.

ఇది గమనించిన అధిష్టానం అర్జెంటుగా రావాలని మెసేజ్ పంపడంతో చంద్రబాబును కలిశారు.ఈ సందర్భంగా నాయుడుతో చంద్రబాబు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఎవరిని వదిలిపెట్టమని, అధికారంలోకి రాగానే మంచి అవకాశం ఇస్తానని నాయుడుకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా జనసేన పార్టీలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్, యువ నాయకుడు, ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చాగంటి మురళీకృష్ణ ల మధ్య గత రెండేళ్లుగా సఖ్యత లేదు. పార్టీ పిలుపులు, స్వతంత్ర దినోత్సవాలు ఇలా ఏ కార్యక్రమం చేసిన నాయకర్, చాగంటి రెండు గ్రూపులుగానే కొనసాగిస్తున్నారు. నరసాపురం నియోజకవర్గంలో మురళి కృష్ణకు ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రెండేళ్లుగా వేరువేరుగా ఉంటూ జనసేనకు సీటు ఇస్తే ఎలా నెగ్గించగలరని చర్చ జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకర్, మురళీకృష్ణ లను మంగళగిరిలోని జనసేన రాష్ట్ర కార్యాలయం పిలిచారు. శనివారం వీరిద్దరితో పవన్ కళ్యాణ్ సమావేశమై విభేదాలు పక్కన పెట్టి పార్టీ అభ్యర్థి గెలుపునకు కలిసి పనిచేసి విజయం సాధించాలని చెప్పినట్లు సమాచారం.

## ఇద్దరు వాలంటీర్లు తొలగింపు

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** కొయ్యలగూడెం మండలం పరింపూడి లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఇద్దరు మహిళా వాలంటీర్లను విధుల నుండి తొలగించినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మల్లవరంలో ఇద్దరు వాలంటీర్లు తొలగింపు

**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లవరం గ్రామపంచాయతీ నందు గల సి5,సి6 క్లస్టర్లకు చెందిన వాలంటీర్లు గూడూరు దుర్గాప్రసాద్, దేవగుప్తపు సాయి జగదీష్ రాజకీయ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు నిర్ధారించబడినందున ఎన్నికల నియమావళిని అనుసరించి విధుల నుండి తొలగించిన్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవి రమణారావు తెలిపారు. దర్బరేవు గ్రామపంచాయతీకి చెందిన సి2 క్లస్టర్ వాలంటిర్ బుద్ధరాజు ప్రశాంతి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి తన చరవాణి నందు తన క్లస్టర్ పరిధిలోని వాట్సాప్ గ్రూపులకు రాజకీయ సందేశములు పంపించున్నట్లు ధ్రువీకరించబడినందున సదరు వాలంటీర్ ను విధులు నుంచి తొలగించుచు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు ఉత్తర్వులు జారీ చేసారు.

## పోలవరం ఉమ్మడి అభ్యర్థిగా జనసేన నేత చిర్రి బాలరాజు

### పట్టు పట్టి సాధించిన ఏజెన్సీ టైగర్ కరాటం'

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** టిడిపి జనసేను బిజెపి కూటమిలో సీట్ల సర్దుబాటుపై గందరగోళంగా ఉన్న పోలవరం అభ్యర్థిత్వంపై నెలకొన్న ఉత్కంఠకు శనివారం తెరపడింది. కూటమికి ఇచ్చిన సీట్లలో భాగంగా పోలవరం జనసేన దక్కించుకుంది. పోలవరం జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజుకు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్నిర్ణయం తీసుకున్నారు. అయితే పొత్తులో ఉన్న పార్టీల అధినేతలకు తలనొప్పిగా మారిన పోలవరం ఎట్టకేలకు జనసేన తన ఖాతాలో వేసుకుంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన పోలవరం సీటుని దక్కించుకునేందుకు కూటమి పార్టీల అధినేతలు మల్ల గుల్లాలు పడ్డారు. ఇప్పటివరకు సీటు తమ పార్టీకే వస్తుందంటే లేదు తమ పార్టీకే వస్తుందంటూ ఎవరికి వారు ధీమాతో ఉన్నారు. ఆశావాహుల మధ్య పోటీ కూడా తీవ్రంగానే ఉంది. సీటుపై తెలుగుదేశం పార్టీలో అయోమయం గందరగోళం నెలకొన్నప్పటికీ నాయకులు సంయమనం పాటించి పొత్తుల్లో ఎవరికి ఇచ్చినా అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేద్దామని నిర్ణయించుకున్నారు. పోలవరంఎట్టిపరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకే టికెట్ కేటాయిస్తారని గట్టి నమ్మకంతో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో బలమైన నాయకుడు, ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు పట్టు పట్టి జనసేనకు తెచ్చుకున్నారు. రాజకీయ రణరంగంలో తనంటే ఏమిటోమరో మారు నిరూపించుకున్నారు ఏజెన్సీ టైగర్. ఇప్పటివరకు ఎంతమంది పేర్లు తెర వెనుక వచ్చినప్పటికీ ఉమ్మడి అభ్యర్థి పేరును



జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ తెరముందుకు తీసుకురావడంతో నియోజకవర్గంలో ఉత్కంఠ వీడింది. పోలవరం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా చిర్రి బాలరాజుని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించినట్లు జనసేన నాయకులు తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌చిర్రి బాలరాజుకు సీటు ఇస్తున్నట్టు లేఖను కూడా అందజేసినట్లు పేర్కొన్నారు.కాగా మూడు పార్టీలను కలుపుకొని పనిచేస్తానని,పోలవరం భారీ మెజార్టీతో గెలిపించిబహుమతిగా ఇస్తానని చిర్రి బాలరాజు అధిష్టానానికి చెప్పినట్లు తెలియజేశారు.


## జిల్లాలో పలు చోట్ల నగదు పట్టివేత


**ఏలూరు/ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో అధికారులు ముమ్మరంగా తనిఖీలునిర్వహిస్తున్నారు.శనివారం నిర్వహించిన తనిఖీల్లో రూ.2.59లక్షలు సీజ్ చేసినట్లు ఉంగుటూరు నియోజక వర్గ ఎన్నికల అధికారి ,ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కె.ఖాజావలి వెల్లడించారు.




ఉంగుటూరు చెక్ పోస్టు వద్ద పలు వాహనాలను సిట్టింగ్ సర్వైలెన్స్ టీమ్ జరిపిన తనిఖీల్లో రూ.99 లక్షల నగదు,మరొకరి వద్ద రూ.1.01 లక్షల నగదు గుర్తించి స్వాధీన పరచుకున్నారు.అదేవిధంగా గణపవరం మండలం పిప్పర వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం రూ.61 వేల నగదు ను సీజ్ చేసినట్లు అర్ డివోఎన్ఎస్ కె.ఖాజావలీ తెలిపారు.అదే విధంగా కామవరపుకోట మండలంలో ఎన్నికల చెక్పోస్ట్ వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలలో రూ.1,60,000 నగదు స్వాధీన పరుచుకున్న ఎన్నికల అధికారి మొహిదిన్.

## టిడిపి వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఉమ్మడి జిల్లా నేతలు





**మంగళగిరి,మేజర్‌న్యూస్ :** టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన వర్క్ షాప్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు నాయకులు,ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.ఈసమావేశంలోపితాని సత్యనారాయణ ,నిమ్మల రామానాయుడు,తోట సీతారామలక్ష్మి,చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, చింతలపూడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్,పార్టీ కార్యదర్శులు గొర్రెల శ్రీధర్,దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు. ఇంకా పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు,జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మార్కెట్ చైర్మన్ జగ్గవరపు. ముత్తారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ కూటమి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ రాజ్ గురు,సుఖదేవ్‌ల వర్ధంతి కార్యక్రమం

**నర్సాపురం,మేజర్ న్యూస్ :** దేశ స్వాతంత్రం కోసం చావును సైతం చిరునవ్వుతో స్వాగతించి అమరులైన భగత్ సింగ్,సుఖదేవ్,రాజ్ గురుల 93వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక మీరా స్మారక గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.

ఈ సందర్బంగా గ్రంథాలయ నిర్వహణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అమరులైన భగత్‌సింగ్‌రాజ్ గురు సుఖదేవులు నుండి నేటితరం యువత స్ఫూర్తిని పొందాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు పొన్నాడ రాము, నోములకొండ,కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు

### -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన చర్యలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సంయుక్తంగా శనివారం పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళినికట్టుదిట్టంగాఅమలు చేయడం జరుగుచున్నదన్నారు. ఎంసీసీ ఉల్లంఘనపై నమోదైన కేసుల వివరాలను ప్రతిరోజు ఈసిఐకి నివేదికను పంపడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 41 ఫిర్యాదులు అందాయని,వాటిలో29ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది అన్నారు. 19 ఫిర్యాదులను 100 నిమిషాల లోపుగానే పూర్తి చేయడం జరిగింది అన్నారు. ఇప్పటివరకు రూ.19.25 లక్షలు నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. పాలకొల్లు నియోజవర్గంలో చించినాడ, ఆచంట నియోజకవర్గంలో సిద్ధాంతం, భీమవరం నియోజకవర్గంలో లోసరి, ఉండి నియోజకవర్గంలో దుంపగడప, తాడేపల్లి గూడెం నియోజకవర్గంలో పెద తాడేపల్లి వద్ద చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీల నుండి 101 దరఖాస్తులు వివిధ అనుమతుల కోసం అందాయని, వాటిలో 95 దరఖాస్తులకు అనుముతులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద ఇప్పటివరకు 11 మంది వాలంటీర్లను తొలగించడంజరిగిందన్నారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అజిత వేజెండ్ల మాట్లాడుతూ సామాన్యుడు సైతం స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణంకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ఉల్లంఘనలకు ఏ సెక్షన్ల కింద కేసులను నమోదు చేయడం జరుగుతుందో వివరించారు. ఈకార్యక్రమంలో ఎలక్షన్ సూపరింటెం డెంటు సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మళ్లీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలి : ఆళ్లనాని



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** శాసనసభ్యులు క్యాంప్ ఆఫీస్‌లో జిల్లా వైఎస్ఆర్సిపిసెక్రటరీపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి,జనసేన పార్టీల నుండి పెద్ద సంఖ్యలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమానికి ఆకర్షితులై వైసిపిలో చేరారు. మళ్లీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రావాలని ఆకాంక్షతో తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు 100మందికి పైగ ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు,శాసనసభ్యులు ఆళ్ళ నాని సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆళ్ళనాని మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి శక్తి వంచన లేకుండా అందరూ కృషి చేయాలని దిశా నిర్దేశం చేస్తూ పల్లి శ్రీనివాసరావు కృషిని అభినందిస్తూ,పార్టీ విజయానికి ఇది గొప్ప శుభ సూచకం అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ బొద్దానిశ్రీనివాస్,జిల్లా నాయకులు మంచెం మైబాబు,వైఎస్ఆర్సిపి ఏలూరుఉపాధ్యక్షులుపిట్టా ధనంజయ్, కార్పొరేటర్లు జున్నూరు కనుక నరసింహారావు,ఆరేపల్లి సత్తిబాబు, సుంకర చంద్రశేఖర్,వైఎస్ఆర్సిపి యువజన ప్రధాన కార్యదర్శి పిట్టా మోహన్,వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వైసిపి ప్రచారం



**కలిదిండి, మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డిఎన్ఆర్ పెద్ద కోడలు అనుపమ పర్యటించారు. ఈ సందర్భంగా కలిదిండి మండలం గుర్వాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి నిర్వహించారు. ప్రతి అక్క,ప్రతిచెల్లితో మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం నాగేశ్వరరావు ఇరువురు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని.. ప్రజల ఆశీస్సులు కూడా వారిరువురికి అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రములో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధికి మరో అవకాశం ఇవ్వండి



**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :**రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో నడిపించిన వైసీపీకి మరో అవకాశం కల్పించాలని దూలం స్వాతి పేర్కొన్నారు. మండలంలోని పెదగొన్నూరు గ్రామంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో డిఎన్ఆర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సంక్షేమాభివృద్ధితో చేసిన పనులు వివరిస్తూ మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ తాడంకి శిరీష, వైస్ ఎంపిపిలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, ఎంపీటీసీ ఏసుబాబు, నాయకులు మొట్రూ ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, రాచూరి కుమార్, పేర్ని పృథ్వి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అనుమతులన్నీ.. సువిధతోనే

**-రాజకీయ పక్షాల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే ర్యాలీలు,సమావేశాలు,ప్రదర్శనలు,మైక్‌సెట్స్,వాహనాలు, హోర్డింగులు వంటి వినియోగానికి సువిధ యాప్ ద్వారా ఖచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల ప్రచార నియమాలు, సువిధ యాప్ పై అవగాహన తదితర అంశాలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార అనుమతుల కోసం అభ్యర్థులు, పార్టీలు 48 గంటల ముందుగా సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు అనుమతులు ఇస్తారన్నారు. ఈ యాప్ ద్వారా నిష్పక్షపాతంగా అందరికి ఒకే విధమైన సేవలు అందించబడతాయన్నారు. ప్రచార కార్యక్రమానికి సంబంధించి ముందస్తు ప్రణాళిక చేసుకొని సంబంధిత వివరాలతో ఆయా అనుమతులు పొందాలని సూచించారు.ఎన్నికలప్రచారం,ర్యాలీలు,సమావేశాలు నిర్వహించుకోవడానికి పొందవలసినముందస్తుఅనుమతులపైఅవగాహన ఉండాలన్నారు. వాహనాలు, లౌడ్ స్పీకర్లు, ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారానికి సంబంధించి రిటర్నింగ్అధికారులనుంచి ముందుగా అనుమతి పొందాలన్నారు.సువిధయాప్ (https://suvidha.eci.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకొని పర్మిషన్ పొందిన తర్వాతనే వారి కార్యక్రమాలను నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా రాజకీయ పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. 'సి 'విజిల్ కు సంబంధించి ఇంతవరకు అందిన 32 పిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి 9మందివాలంటీర్లను ,16 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను, ఇద్దరు రెగ్యులర్ఉద్యోగులనువిధులనుంచితొలగించడం జరిగిందన్నారు. ఓటరు నమోదుకు సంబంధించి ఫారం-6 ధరఖాస్తులను నామినేషన్ల తుదిరోజు వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈనెల 16 వరకు అందిన ఫారం-7,8 ధరఖాస్తులను పరిగణలోకి తీసుకోగా తదుపరి వచ్చినవాటినినిలుపుదలచేశారన్నారు. సమావేశానికి వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులైన ఎస్.భరత్ రావు(బిఎస్పీ),నెరుసు నెలరాజు(బిజేపి) ,ఎస్.బాబూ ప్రసాద్(కాంగ్రెస్), ఎం.ధశరధకుమార్ (ఆఎమ్ఆద్మీ), ఉప్పాలజగదీష్‌బాబు,యు.బాలానందం(టిడిపి), దిరిశాల సూర్యచంద్రరావు(వైఎస్ఆర్ సిపి),కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి తదితరులు హాజరయ్యారు.

# ఏలూరులో సందడి చేసిన అనన్య సినిమా హీరో,హీరోయిన్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరులో సాయి బాలాజీ థియేటర్లో అనన్య సినిమా హీరో, హీరోయిన్లు సందడి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సినిమా హీరో జుత్తిగ జయరాం మాట్లాడుతూ అనన్య సినిమా కుటుంబ సభ్యులందరినీ అలరిస్తుందన్నారు. సినిమాలో హర్రర్,ప్రేమ మొదలగు అంశాలతో పాటు కామెడీ కూడా ఆకట్టుకుంటుంది అన్నారు. హీరో సుమన్ ముఖ్య పాత్రలో పోషించారని అదేవిధంగా జబర్దస్త్ కమెడియన్లు ఇందులో మంచి పాత్రలు పోషించారని తెలిపారు. సినిమా డైరెక్టర్ బొమ్మిడి ప్రసాద్ రాజు తో పాటు నిర్మతలు గంగాధర్ శర్మ పలువురు ఏలూరు జిల్లాకు చెందిన వారనితెలిపారు.సినీహీరోయిన్‌చందన మాట్లాడుతూ సినిమాలో బంధుత్వాలు బాంధవ్యాలుతో కూడిన ప్రేమ,హర్రర్ అంశాలు అన్నీ ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా హీరో జయరామ్ ను సత్కరించారు

## జర్నలిస్టుల సమస్యలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ఉంచాలని, అధికారం వచ్చిన అనంతరం వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇజ్రాయెల్, మారుతీ రావులు అన్నారు.శనివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే పిలుపుమేరకు స్థానిక ఆర్డిఓ అచ్యుత అంబరీష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సేవలందించి మరణించిన జర్నలిస్టులకు ఇప్పటివరకు పరిహారం ఇవ్వలేదని,అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్‌లు మంజూరుచేయటంతో పాటు అందరికీ ఇల్లు స్థలాలు ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా సేవ్ జర్నలిజం,సేవ్ డెమోక్రసీఅంటూనినాదాలు చేసి,ప్లకార్డులు ప్రదర్శించారు .ఈకార్యక్రమంలోసిహెచ్‌వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, గంట ఆనందరాజు, పాండురంగారావు, చెరుకూరి రాజేష్, రాంబాబు, సత్యనారాయణ, ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు.

## సింగగూడెంలో వైసిపి ఎన్నికల ప్రచారం



**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం, సింగగూడెం గ్రామ పంచాయతీలో వైసిపి నేతలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు సింగగూడెం గ్రామ పంచాయతీలోని,రేగులగూడెంలో విజయ రాజు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆ గ్రామంలో ఉన్న ఆర్సీఎం చర్చిలో విజయరాజు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి నాయకులు,గ్రామ పెద్దలు గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా ఆహార పోషణా ముగింపు వేడుకలు



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:**ఐ.సి.డి.యస్ జంగారెడ్డిగూడెం ప్రాజెక్ట్ పరిధిలోని ద్వారకాతిరుమల సెక్టారులో ఈనెల 9వ తారీఖు నుంచి 23వ తారీకు వరకు జరిగినపోషణ పక్షోత్సవంలలు ముగింపు వేడుకలు శనివారం మండలంలోని గుండుగొలను కుంట పంచాయితి పరిధిలో పోషకాహార పక్షోత్సవాలులో భాగంగా ముగింపు వేడుకే దీనిలో భాగంగా వెల్ బేబి షో నిర్వహించి పోషకాహారం మరియు ECCE గురించి పిల్లల తల్లి దండ్రులకు వివరించారు.అనంతరంక్విజ్‌పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీజ, యంయల్‌హెచ్‌ఓఏయన్‌యంలు,అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# మల్లవరంలో ముదునూరి ఎన్నికల ప్రచారం

## పార్టీలోకి భారీగా చేరికలు





**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు ప్రజా ఆశీర్వాద ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన తెలుగుదేశం పార్టీల నుండి భారీగా వైసీపీలో చేరారు. వివిధ గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఉదయం 8 గంటలకే మల్లవరం చేరుకున్నారు. పులకండం మాధవరావు రైస్‌మిల్లు దగ్గర నుండి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వంలో పేదల కోసం అమలు జరుపుతున్న పథకాలను వివరిస్తూ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తూ ప్రసాదరాజు ముందుకు సాగారు. వందల మంది కార్యకర్తలు ఆయన వెంట నడవడంతో గ్రామంలో కోలాహలంగా మారింది. యువకులు, వృద్ధులు, చిన్న పిల్లలు సైతం వైసీపీ జండా చేత పట్టుకుని ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మీకు ఇంకా ఏమైనా కావాలా, ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలు మీకు అందుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా అవకాలు అమలు చేస్తున్నారని, మరోసారి అవకాశం ఇచ్చి మరింతఅభివృద్ధికి తోడ్పడాలని ప్రసాదరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్‌చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమణి నాగరాజు, వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు చినమిల్లి చంద్రశేఖర్, జే విఆర్,పోలిశెట్టి గోపీనాథ్,దొంగ మురళీకృష్ణ,పులకండ మాధవరావు,పలువురుపార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉప కారాగారన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం1వ అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)జి.సురేష్ బాబు స్థానిక ప్రత్యేక ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. రిమాండ్ ముద్దాయిలు కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉచిత న్యాయసహాయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. వంటశాలను,ఆహారపదార్థాలను, జైల్‌ప్రాంగణాన్ని పరిశీలించారు. మురికి నీటి గుంటలు లేకుండా చూడాలన్నారు. క్రమశిక్షణ కలిగి సత్ప్రవర్తనతో ఉండాలన్నారు. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందే విధంగా ప్రతి ఒక్కరిలో పరివర్తన రావాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్‌ను పరిశీలించి,ప్రతి మెడిసిన్ కవర్‌పై మెడిసిన్ కాలాతీత తేదీ కనిపించేలా చూడాలని జైల్ సిబ్బందికి సూచనలిచ్చారు. జైల్ విజిటింగ్ లాయర్ బి.లోకేశ్వర రావు,జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ దేవ్‌ల ఆశయాలు నెరావేర్చలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** బ్రిటిష్ సామ్రాజ్య వాదుల నుండి భారతదేశ విముక్తి కోసం సాగిన స్వతంత్ర సంగ్రామంలో తమదైన శైలిలో విప్లవ పోరాటం చేసిన సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్‌లు అతి చిన్న వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన విప్లవ వీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని యువతకు సీపీఐ కార్యకర్తలకు సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 93 వర్ధంతి సందర్భంగా స్థానిక ఏలూరు కొత్తపేటలో బొమ్మి రంగారావు స్వారక గ్రంథాలయం వద్ద గ్రంథాలయ నిర్వాహకులు భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని జరిపారు. భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐవైఎఫ్ నాయకులు భజంత్రీ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు ఎస్ సంజీవరావు,బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయ నిర్వాహకులు చింతల సూర్య నారాయణ,రెడ్డి నాగేశ్వరరావు,కొత్తల రాము,గేదెల నాగేశ్వరరావు, కనకం జగన్,ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి నిలువలు తగ్గకుండా చర్యలు చేపట్టాలి

### కమిషనర్ వెంకటేశ్వరరావు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నీటి నిల్వలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు.శనివారం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల మేరకు పురపాలక సంఘం ఆధీనంలో గల హెడ్ వాటర్ వర్క్సును, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లను ఆయన తనిఖీ చేశారు. రాబోవు వేసవికాలమును దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా చర్యలు తీసుకొనవలసినదిగా పరిశుభ్రమైన మంచినీటిని అందించుటకై తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారు. మంచినీటి సరఫరాకు కావలసిన ఆలమ్ నిల్వలను, క్లోరిన్ గ్యాస్ సిలిండర్లను తనిఖీ చేసిన కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఇప్పటికి ఉన్న నీటి నిల్వలలు తగ్గకుండా చర్యలు తీసుకొనవలసినదిగా మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును ఆదేశించారు. పట్టణంలోని15 సచివాలయాల యందు నీటి సరఫరా చేయు సమయములో క్లోరిన్ టెస్ట్ విధిగా నిర్వహించి సదరు టెస్ట్ వివరములు ఆన్లైన్ నందు పొందుపర్చవలసినదిగా వార్డ్ అమినిటీస్ సెక్రటరీలను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్.రమేష్‌బాబు, అసిస్టెంటు ఇంజనీరు వై.సునీల్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీకి సిద్ధం

**-స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ కమతం నిరీక్షణ రావు**



కైకలూరు,మేజర్‌న్యూస్ : కైకలూరు మండలం గుమ్మళ్ళపాడు గ్రామానికి చెందిన కమతం నిరీక్షణరావు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేమడానికి తాను సిద్ధంగాఉన్నానని శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.మాకుటుంబం మొదటి నుండి కాంగ్రెస్‌పార్టీకి అభిమానులం, మేము గతంలో కనుమూరి బాపిరాజు మాజీ ఎమ్మెల్యే దగ్గరనుండిపార్టీ తరుపున పని చేశాను,గత 30సంవత్సరలగా రాష్ట్రంలోని అనేక జిల్లాలలో స్నేహ సంస్థ ద్వారా వివిధ అభివృధి కార్యక్రమాలనునిర్వహించాము..ఎన్జీవో కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల జి.ఓ.ఎన్జీవో ప్రతినిధిగాపనిచేసిన అనుభవంకూడాఉన్నది.కైకలూరు నియోజకవర్గంలో అనేక గ్రామాలలో స్నేహ సంస్థ ద్వారా పిల్లలకు ట్యూషన్ సెంటర్లు నిర్వహించటం.మహిళలకు వివిధ వృత్తులలో ట్రైనింగ్స్, మెడికల్ క్యాంప్స్,మరుగు దొడ్లు కట్టించటం,మొక్కల పెంపకం ,పేదలకు ఆదాయ వనరులు పెంచటమే కకాకుండావికలాంగులకు వివిధ సేవలందించటం,తదితర కార్యక్రమాలునిర్వహించాము. నాసేవలకు గుర్తింపుగా వివిధ అవార్డులను అందుకున్నానని తెలిపారు. నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టి,బిసి, మైనారిటీల ఓటింగ్ అధికంగా ఉన్న సంగతి అందరికీ తెలిసినదే ఈ వర్గాల ప్రజల ప్రతినిధిగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ముందుకి వస్తున్నానని అన్నారు. ఏపి.సి.సి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ సమక్షంలో పార్టీలో చేరానని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో నేను కాంగ్రెస్ పార్టీ తరుపున కైకలూరునియోజ కవర్గంఎ మ్మెల్యేఅ భ్యర్థిగా పోటీ చేయదల చాను. నాఅభ్యర్థిత్వాన్ని ఏ.పీ.సి.సిఅధ్యక్షురాలు షర్మిలరెడ్డికి సమర్పించి ఆమెతో మాట్లాడటం జరిగిందని తెలియజేశారు.నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీటు విషయంలోనా పేరు పరిశీలనలో ఉందని అన్నారు

## ఎన్నికల దృష్ట్యా మండలం అంతటా 144 సెక్షన్

### పెదవేగి ఎస్ఐ రామకృష్ణ



**పెదవేగి,మేజర్‌న్యూస్ :**రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పెదవేగి ఎస్సై రామకృష్ణ సూచించారు. శుక్రవారం రాత్రి మండలంలోని కూచింపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎన్నికల నియమ నిబంధనలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను అనుసరించి మండల వ్యాప్తంగా 144వ సెక్షన్ అమలులో ఉంటుందని దీనిని అనుసరించి నలుగురు లేదా అంతకంటే ఎక్కువమంది రోడ్లపై ఒకే చోట ఉండడం నిషిద్ధం అని అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే వాట్సాప్ గ్రూపులలో రాజకీయ పార్టీలపై తప్పుడు పోస్టులు పెట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్

## పల్లెపోరులో జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ ఫైర్



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి గ్రామంలో మూడవ రోజు కొనసాగిన పల్లె పోరు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని అధికారం చేపట్టిన జగన్ తర్వాతి క్రమంలో డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని మార్చారని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసిన జగన్ ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడుగుతారు, జాబ్ క్యాలెండర్ ఏమైంది, ఇచ్చిన హామీలన్నీ అటకెక్కిపోగా రోడ్లు నాశనం అయిపోయి ప్రజలుగాయాల పాలవుతున్నారని అయినా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ పల్లెపోరు కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ పొత్తు ధర్మం పాటించి ప్రతి ఒక్కరు కూడా నిస్వార్థంగా కూటమి గెలుపునకు పనిచేయాలని రాష్ట్ర అభివృద్ధి దిశగా కూటమి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకుంటూ ముందుకు కదిలారు.ఈ కార్యక్రమంలో పోతుల అన్నవరం,ముత్యాల సత్యనారాయణ,అప్పన్న, తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాల కోసం కృషి చేయాలి



**పెనుగొండ,మేజర్‌న్యూస్:భగత్** సింగ్ ఆశయాల కోసం కృషి చేయాలని జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షుడు సుబ్బరాజు అన్నారు. సిపిఎం కార్యాలయంలో శనివారం భగత్ సింగ్ చిత్రపటానికి తుంట సత్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు.దేశ స్వాతంత్ర్యంకోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు షేక్ పాదుషా, నేలపు ఆదినారాయణ ,వేదంగి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు